# స్త్రీ సంతానం-సర్ప సంతానం

## పాఠము-21



బైబిలులోని

అత్యున్నతమైన సత్యములు

*నీ వాక్యమే సత్యము. యోహాను 17:17*

బైబిలులోని అత్యున్నతమైన సత్యములు

## పాఠము - 21

# స్త్రీ సంతానం-సర్ప సంతానం

**ముఖ్య గమనిక: ప్రతి వేద వాక్య సూచనల కొరకు, దయతో మీ బైబిలు గ్రంథమును పరిశీలన చేసి సమగ్రముగా చదవండి.**

ఈ రోజు మనం మనిషి యొక్క చరిత్రలో ఆరంభదశలో “ఏదేను తోటలో” దేవునిచే ప్రవచింపబడిన ఒక ప్రవచనాన్ని ధ్యానించబోతున్నాం.



అవును! తల్లి అయిన హవ్వ సర్పం మాటలు విని దేవుని ఆజ్ఞను అతిక్రమించి అవిదేయతతో పాపంలో పడిన తర్వాత ఇది సంభవించింది. (1తిమోతి2:14) లో చెప్పబడిన విధంగా ఆదాము కూడా హవ్వను మాదిరిగా తీసుకొని ఆమె అడుగు జాడల్లో నడవడానికి తీర్మానించుకున్నాడు.

అవును!పరిశుద్ధ లేఖనంలోని వాఖ్యాలను చదివి చుద్దాం.

**ఆదికాండం 3:15**

**“మరియు నీకును స్త్రీకిని నీ సంతాన మునకును ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను. అది నిన్ను తలమీద కొట్టును నీవు దానిని మడిమె మీద కొట్టుదువని చెప్పెను.”.**

**ఈ రెండు సంతానాలు ఏంటి?**

**ఈ ప్రవచనం యొక్క అర్థమేమిటి?**



మనకు జవాబులు కావాలంటే కొన్ని వాక్యాలను చదువుకుందాం.

**ఆదికాండం 3 : 9 - 14**

**“దేవుడైన యెహోవా ఆదామును పిలిచి నీవు ఎక్కడ ఉన్నావనెను. అందు కతడు నేను తోటలో నీ స్వరము వినినప్పుడు దిగంబరినిగా నుంటినిగనుక భయ పడి దాగుకొంటిననెను. అందుకాయన నీవు దిగంబరివని నీకు తెలిపినవాడెవడు? నీవు తినకూడదని నేను నీ కాజ్ఞాపించిన వృక్షఫలములు తింటివా? అని అడిగెను. అందుకు ఆదాము నాతో నుండుటకు నీవు నాకిచ్చిన ఈ స్త్రీయే ఆ వృక్షఫలములు కొన్ని నా కియ్యగా నేను తింటిననెను. అప్పుడు దేవుడైన యెహోవా స్త్రీతో నీవు చేసినది యేమిటని అడుగగా స్త్రీ సర్పము నన్ను మోసపుచ్చి నందున తింటిననెను. అందుకు దేవుడైన యెహోవా సర్పముతో నీవు దీని చేసినందున పశువులన్నిటిలోను భూజంతువు లన్నిటిలోను నీవు శపించ బడిన దానివై నీ కడుపుతో ప్రాకుచు నీవు బ్రదుకు దినములన్ని మన్ను తిందువు”**

అవును! ఈ ప్రవచనం వెనకున్నటువంటి అంశమును ఈ వాక్యంలో పొందుకున్నాము.

“నీ సంతానం” వాక్యం-15లో (సాతాను) సర్ప సంతానాన్ని సూచిస్తుంది.

సంతతి అనగా పిల్లలు

**“సర్ప సంతానం” ఎవరు?**

**మరియు “ స్త్రీ స్రంతానం” ఎవరు?**

ఈ యొక్క ప్రవచనం సూచన భాషలో “సర్పం యొక్క తలని నశింపజేయు” విమోచకుని గురించి మాట్లాడుతున్నది.

(లేదా) వేరొక విదంగా చెప్పాలి అంటే

**“సర్పం యొక్క శిరస్సును నశింపజేసినవాడు.”**



అనగా శరీరం మీద కాదు గానీ “తల మీద మాత్రమే” కొట్టడం వల్ల సర్పం మరణిస్తుంది.

“సర్పం” ఇక్కడ దేన్ని సూచిస్తుంది అంటే గొప్ప మోసగాడు అతనే-సాతాను!!

దానికి అనుసందానమైన వాక్యాన్ని చదవండి.(కొరింథీయులకు 11:3)

**(“సర్పము తన కుయుక్తిచేత హవ్వను మోసపరిచినట్లు................)**


**కావున ఈ యొక్క స్త్రీ సంతానంలో ఎవరు ఉన్నారు?**

మొదట హవ్వ తన మొదటి కొడుకు అయినటువంటి కయీనునే తన “సంతానం” అని అనుకుంది. అని క్రింది వాక్యంలో చదువుతాం.

**ఆదికాండం4:1**

**“ఆదాము తన భార్యయైన హవ్వను కూడినప్పుడు ఆమె గర్భవతియై కయీనును కనియెహోవా దయవలన నేనొక మనుష్యుని సంపాదించుకొన్నాననెను.”.**

కానీ కయీను హేబేలును చంపినదానిని చూడగా ఆమె యొక్క ఆలోచన చేదైన ముగింపుకు వచ్చింది.



మొదటి ప్రపంచంలో ఇది సంభవించి చాల కాలం గడిచింది మరియు దాని గురించి తగినంత సమాచారం విశదపరచలేదు.


దాని తర్వాత  రెండవ ప్రపంచంలో దేవుడు “ఇతర దేవతలను ఆరాధించే యూఫ్రటీసు నది అద్దరిన వున్న ప్రదేశమందు అబ్రాహామును పిలిచి వాగ్దానం చేసెను”.(యెహోషువ24:2)

**ఆదికాండం12:1-3**

**“యెహోవా  నీవు లేచి నీ దేశమునుండియు నీ బంధువుల యొద్దనుండియు నీ తండ్రి యింటి నుండియు బయలుదేరి నేను నీకు చూపించు దేశమునకు వెళ్లుము.**

నిన్ను గొప్ప జనముగా చేసి
నిన్ను ఆశీర్వదించి నీ నామ
మును గొప్ప చేయుదును,
నీవు ఆశీర్వాదముగా
నుందువు. నిన్ను
ఆశీర్వదించువారిని

ఆశీర్వదించెదను నిన్ను
దూషించువాని శపించెదను
భూమియొక్క సమస్తవంశ
ములు నీయందు
ఆశీర్వదించబడునని
అబ్రాముతో అనగా".



అవును! అబ్రాహాము అని పిలువబడకముందు అబ్రాముకి దేవుడు ఒక గొప్ప వాగ్ధానం చేసెను. "అబ్రాహాము" అయిన తర్వాత దేవుడు అతనికి వారసులను పుట్టిస్తానని చెప్పెను.

**"ఒక గొప్ప దేశం మరియు భూమి యొక్క సమస్త వంశములు నీ యందు ఆశీర్వదించబడును".**

**ఇదంతా నెరవేరాలి అంటే అబ్రాహాముకి ఒక కుమారుడు – ఒక వారసుడు అవసరం.**


అబ్రాహాము చాలా సంవత్సరాలుగా వారసుడి కోసం వేచి వున్నాడు. అప్పుడు దేవుడు అబ్రాహాముకి పిల్లలు లేని పరిస్థితిని చూసి అతనికి ఒక వారసున్ని ఇచ్చి మరియు వాగ్ధానం చేసెను

**......................అతనికి ప్రదాన సేవకుడుగా వాగ్దానం చెసెను.**

– అని ఈ క్రింది వాక్యంలో పొందుపరచి వున్నది.

**ఆదికాండం15:2-3**

**"అందుకు అబ్రాము ప్రభువైన యెహోవా నాకేమి ఇచ్చిననేమి?నేను సంతానం లేని వాడనైపోవుచున్నానే దమస్కు ఎలియేజరే నా యింటి ఆస్తికర్తయగును గదా.........గనుక నా పరివారంలో ఒకడు నాకు వారసుడగునని చెప్పగా"**



కాని దేవుడు అతనికి నిర్ధారించి చెప్పెను.ఏమనగా వాగ్దాన ప్రకారం అతడు వారసుడు అని స్పష్టం చేశాడు.

అని మనం ఇక్కడ వాక్యం ద్వారా చదవబడుతాం....

**ఆదికాండం15:4**

**"...........నీ గర్భవాసమున పుట్టబోవుచున్నవాడు నీకు వారసుడగునని చెప్పెను".**

అవును! దేవుడు అతనికి స్పష్టంగా చెప్పెను, వాగ్దానంతో పొందిన వారసుడు మరియు అతనినుంచే జన్మిస్తాడు అని!

కానీ ఓపికతో చాలా సంవత్సరాలు తర్వాత అబ్రాహాము భార్య శారా గ్రహించింది

ఏమనగా... తాను గర్భమును దాల్చడానికి అనర్హురాలని మరియు అబ్రాహాముకి ఒక సలహా ఇచ్చింది.దాని గురించి క్రింది వాక్యంలో చదువుతాం.



**ఆదికాండం16:2-4**

**"కాగా శారయి ఇదిగో నేను పిల్లలు కనకుండా యెహోవా చేసి యున్నాడు.నీవు దయచేసి నా దాసితో పొమ్ము.... అతడు హాగరుతో పోయినప్పుడు అమె గర్భవతి ఆయెను".**

అవును! హాగరు - శారా యొక్క దాసికి అబ్రాహాముకి జన్మించినవాడు !!

ఇష్మాయేలు,మరియు అబ్రాము చివరిగా అతడే వాగ్దాన పుత్రుడు,జన్మించాడని అనుకొంటాడు !


అప్పుడు అబ్రాహాము వయస్సు 86 సంవత్సరాలు(ఆదికాండం16:15,16).

ఒక రోజు శారయి (అబ్రాహాము భార్య)కి 90 సంవత్సరాలు నిండింది. మరియు అబ్రాహాముకి 99 సంవత్సరాలు.తర్వాత ఏం జరిగిందో క్రింది వాక్యంలో నమోదు చేయబడింది.

**ఆదికాండం17:16,17**

**"నేనామెను ఆశీర్వదించి ఆమె వలన నీకు కుమరుని కలుగజేసెదను.నేనామెను ఆశీర్వదించెదను.ఆమె జనములకు తల్లియై యుండును.జనముల రాజులు ఆమె వలన కలుగుదురని అబ్రాహాముతో చెప్పెను.అప్పుడు అబ్రాహాము సాగిలపడి నవ్వి**

నూరేండ్లవానికి సంతానం కలుగునా?తొంబై యేండ్ల శారా
పిల్లల్ని కనునా?అని మనసులో అనుకొనెను".




**అవును! దేవుడు అబ్రాముని ఒక సందేశంతో కలిశాడు!**

ఇక్కడ అబ్రాహాముకి 99 సంవత్సరాలు.శారాకి 90 సంవత్సరాలు వున్నప్పుడు దేవుడు అబ్రాహాముకి శారా ద్వారా నీకొక కుమారుడు జన్మిస్తాడని అభయమిచ్చాడు

ఈ మాట అతనిని "నవ్వులాటకి" నమ్మలేని ఆశ్చర్యానికి గురి సేసింది!

**అతడు ఇది హాస్య కరంగా వుందని అనుకున్నాడు!**



ఇప్పుడు ఆమెకి 90 సంవత్సరాలు కానీ ఆమె పిల్లవాన్ని మోసే వయస్సు ఎప్పుడో దాటి పోయింది.ఆమెకి స్త్రీధర్మము నిలిచిపోయెను.

అని క్రింద పొందుపరచబడింది.

### ఆదికాండం18:11

**“అబ్రాహాము శారాయును బహుకాలం గడచిన వృద్ధులై యుండిరి. స్త్రీ ధర్మము శారాకు నిలిచిపోయెను గనుక!”.**

అవును!అబ్రాహాము ఆలోచించినది ఏమనగా ఇదంతా ఒక హాస్యకరమైన విషయం మరియు శారాకి శిశువుని మోసేంత బలం లేదని అనుకొని ఇష్మాయేలే తన వారసుడని అనుకొంటాడని క్రింది వాక్యంలో చూడవచ్చును.

### ఆదికాండం 17:18

**“అబ్రాహాము ఇష్మాయేలు నీ సన్నిధిని బ్రతుకననుగ్రహించుము అని దేవునితో చెప్పగా”**



కానీ దేవుడు అబ్రాహాముకి స్పష్టంగా జవాబిచ్చెను.

### వాక్యం-19

**“............ నీ భార్య అయిన శారా నిశ్చయముగా నీకు కుమారుని కనును.నీవు అతనికి ఇస్సాకు అని పేరు పెట్టుదువు.అతని తర్వాత అతని సంతానము కొరకు నిత్య నిబందనగా నా నిబంధననుఅతనితో స్థిరపరచెదను”.**

అవును!అబ్రాహాముకి ఇదంతా నమ్మసక్యంగా లేదు !!

కొన్ని నెలలు గడచిన తర్వాత..... ఒక “ఆశ్చర్యకరమైన” విషయం ఏమనగా శారా గర్భవతి,అబ్రాహాముకి ఇదంతా నమ్మసక్యంగా లేదు...... కానీ తర్వాత నమ్మాడు!!



మరియు ఇస్సాకు జన్మించడంతో, అబ్రాహాముకి దేవుని మీద బలమైన విశ్వాసం పెరుగుతూ వచ్చింది. అప్పుడొకరోజు, దేవుడు అతనిని పరీక్షించాలనుకున్నాడు !!
అదేమనగా క్రింది వాక్యంలో చదువుకుంటాం.

**ఆదికాండం22:1-2**


**"ఆ సంగతులు జరిగిన తర్వాత దేవుడు అబ్రాహామును పరిశోదించెను. ఎట్లనగా ఆయన అబ్రాహామా అని పిలువగా అతడు చిత్తము ప్రభువా అనెను. అప్పుడాయన నీకు ఒక్కడైయున్న నీ కుమారుని అనగా నీవు ప్రేమించు ఇస్సాకును తీసుకొని మోరీయా దేశమునకు వెళ్లి అక్కడ నేను నీతో చెప్పబోవు పర్వతములలో ఒకదాని మీద దహనబలిగా అతని నర్పించుమని చెప్పెను".**

ఈ యొక్క వాక్యాలు - "దీని తర్వాత జరగబోవు కార్యాలను" సూచిస్తూ దానికి అనుబంధకముగా ముందున్నటువంటి 21వ అధ్యాయంలో అనుసందానమై యున్నది. ఇస్సాకు యొక్క జననమును.... అతను పాలు విడుచుటను.........ఆ రోజు ఏర్పాటు చేసినటువంటి కార్యమందు ప్రత్యేకమైన విందును మరియు ఆ విందులో సంభవించిన కార్యములను క్రింది వాక్యంలో చదువుకుంటాం.

**ఆదికాండం 21:8-12**

**"అబ్రాహాము నా కుమారుడా,దేవుడే దహనబలికి గొర్రె పిల్లను చూచుకొనునని చెప్పెను.ఆలాగు వారిద్దరు కూడి వెళ్లి దేవుడు అతనితో చెప్పిన చోటికి వచ్చినప్పుడు అబ్రాహాము అక్కడ బలిపీటమును కట్టి కట్టెలు చక్కగా పేర్చి తన కుమారుడగు ఇస్సాకును బందించి ఆ పీటము పైనున్న కట్టెలమీద వుంచెను.అప్పుడు అబ్రాహాము తన కుమారుని వధించుటకు తన చెయ్యి చాపి కత్తి పట్టుకొనగా యెహోవా దూత పరలోకము నుండి అబ్రాహామా-అబ్రాహామా అని అతని పిలిచెను.అందుకతడు చిత్తము ప్రభువా అనెను.అప్పుడు ఆయన ఆ చిన్న వాని మీద చెయ్యి వేయకుముఅతనినేమియు చేయకుము.నీకు ఒక్కడైయున్న నీ కుమారుని నాకియ్య వెను తీయలేదు కనుక నీవు దేవునికి భయపడు వాడవని యిందువలన నాకు కనబడుచున్నదనెను".**

అవును! ఇష్మాయేలు ఇస్సాకును చూసి వెక్కిరించెను.ఇది చూసిన శారా ఇష్మాయేలును అసహ్యించుకొని అబ్రాహాముతో...... ఇష్మాయేలును అతని తల్లిని ఇంటి నుండి వెలి వేయమని అడిగింది.




ఈ విషయం అబ్రాహాముని చాలా బాధ పెట్టింది. ఎందుకంటే ఇష్మాయేలు కూడా తన సంతానమే కాబట్టి!

కాని దేవుడు శారా చెప్పిన విదంగా నడుచుకొనమని అబ్రాహాముకి బోదించెను. కాబట్టి అబ్రాహాము దేవుని మాటని నమ్మి విదేయతతో మరుసటి రోజు ఉదయమే హాగరును అతని కుమారుడు ఇష్మాయేలును ,వారికి ఆహారంగా రొట్టె,నీళ్లు ఇచ్చి పంపివేసెను.

ఈ విధంగా ఇస్సాకు ఒక్కడే ఇంట్లో ఉన్నాడని దేవునికి తెలిసి ఇలా చెప్పెను.

"..........ఇప్పుడు నీకుమారుని తీసుకొని, అనగా నీకు ఒక్కడైయున్న ఇస్సాకుని............"



ఇప్పుడు అబ్రాహాము ఏం చేశాడు?

నువ్వే అబ్రహాము స్థానంలో ఉన్నట్లయితే ఏం చేసే వాడివి?

**దేవుడు నిన్ను అడిగినట్లయితే నీవు ప్రేమించు నీ కుమారున్ని తీసుకొని కొండ దగ్గరికి వెల్లి...... దహనబలిగా అర్పిస్తావా?**

ఈ యొక్క సంగతులను ఒక్కస్సారి కల్లుమూసుకొని ఆలోచించండి.
ఇది సత్యం!
**ఇది మాయా కథ లేదా వ్యాసం కాదు!!**

అబ్రాహాము దేవుని మాటకి విధేయతతో బాధ కలిగినటువంటివాడిగా కనబరచుకొనక ఇక్కడ జరిగినదంతా శారాకి వివరించాడు. బహుశా అతను ఇలా చెప్పి వుండవచ్చు.

**–"మూడు దినముల తర్వాత...... పర్వతం మీద బలిగా సమర్పించడానికి మన కుమారున్ని బలిగా ఇవ్వమని అడిగెను".**

దేవుడు అడిగిన విదంగానే ఆ తర్వాత అబ్రాహాము మూడవరోజు అన్ని సిద్ధం చేసుకొని దేవుడు నిర్దేషించినటువంటి మోరీయా పర్వతం వద్దకు ప్రయానించసాగాడు.



అబ్రాహాము మూడు రోజుల ప్రయాణం తర్వాత పర్వతం చేరుకున్నాడు. తన సేవకులతో పర్వతానికి దూరంగా వేచి వుండండి అని ముఖ్యమైనటువంటి విషయాన్ని వారితో చెప్పాడు.

అబ్రాహాము సేవకులతో ఏం చెప్పాడో క్రింది వాక్యంలో చదవగా విందాం.

**ఆదికాండం 22:5**

**"తన పనివారితో మీరు గాడిదతో ఇక్కడనే వుండండి నేనును ఈ చిన్నవాడును అక్కడికి వెళ్లి దేవునికి మ్రొక్కి మరల మీ యొద్దకు వచ్చెదమని చెప్పి."**

**ఇప్పుడు మీరు అబ్రాహాము యొక్క విశ్వాసమును గమనించారా??**

అబ్రాహామును దేవుడు తన కొడుకును "దహనబలిగా" ఇవ్వమని అడిగిన వెంటనే సిద్దపడ్డాడు.

**అతనికి ఇట్టి విశ్వాసం ఎలా వచ్చింది?**

**తన కుమారుడైనటువంటి ఇస్సాకును బలిగా సమర్పిస్తాను అన్న మాటలను ఎలా చెప్పగలిగాడు?**

**నిజంగానే అబ్రాహాము తన సేవకులకి అబద్ధం చెప్పలేదు!**

ఇప్పుడు అబ్రాహాము మనసుకి వెళ్లి చూద్దాం-

- **మోరీయా పర్వతాన్ని చేరుకోడానికి అబ్రాహాము తగినంత నిద్ర లేకుండా......
రెండు రాత్రులు గడిపాడు.**

అతను తన ప్రియ కుమారుడైన ఇస్సాకును బలిగా ఇవ్వమని అడగడంలో దేవుని యొక్క ఉద్దేశం ఏమిటో అని అతడు రాత్రంతా మేలుకొని ఆలోచించసాగాడు!

- **తన వారసుడైన ఇస్సాకు ద్వారా ప్రపంచం ఆశీర్వదింపబడుతుంది అని కొన్ని సంవత్సరాలు ముందు వాగ్దానం చేసింది అదే దేవుడు కాదా?????**

- **శారా పిల్లల్ని కనే వయస్సు, ఋతు విరతిని విరతిని కోల్పోయినప్పటికి దేవుని అద్భుతమైన శక్తి వలన శారా ఇస్సాకుకి జన్మని ఇవ్వలేదా.....?**

అని ఈ క్రింది వాక్యంలో చదువునట్టుగా –

**ఆదికాండం 18:11,12**

**“.....స్త్రీ ధర్మము సారాకి నిలిచి పోయెను గనుక,శారా నేను బలము ఉడిగిన దాననైనను తరువాత నాకు సుఖము కలుగునా?నా యజమానుడు వృద్ధుడు గదా! అని తనలో తాను నవ్వుకొనెను”.**

ఇదంతా చేసిన దేవుడే ఒకానొక్క కుమారున్ని “దహనబలిగా” చంపమని కోరుతున్నడా?

అవును! అబ్రాహాము వీటన్నిటి గురించి ఆలోచిస్తూ "ఆకాశంవైపు" తేరి చూస్తూ "దేవుడు" ఏ విధంగా ఏ బలి కోరుతున్నాడో అని ఆలోచనలో పడ్డాడు

...............సజీవంగా తన కొడుకుని తిరిగి ఇస్తాడని అబ్రాహాముకి తెలియదు కానీ!



.............అబ్రాహాము దేవున్ని నమ్మాడు!

**పైన చెప్పబడిన కారణాలు,అబ్రాహాము యొక్క విశ్వాసం,తన సేవకులకి చెప్పేలా చేశాయి!**

అవును! మరణం నుంచి గొప్ప పునరుద్ధానమను జీవం పొందే,మొట్ట మొదటిగా ఊహించినటువంటి వ్యక్తి అబ్రాహాము !

అవును! అబ్రాహాము విశ్వాసం ఆకరి పరీక్ష భవిష్యత్తును కలిగి వున్నదా !! ? దానిని క్రింది వాక్యంలో చదువుకుందాం.

**ఆదికాండం22:9-10**

**"ఆలాగు వారిద్దరు కూడి వెళ్లి దేవుడు అతనితో చెప్పినచోటికి వచ్చినప్పుడు అబ్రాహాము అక్కడ బలి పీఠమును కట్టి కట్టెలు చక్కగా పేర్చి........తన కుమారుని వధించుటకు తన చెయ్యి చాపి కత్తి పట్టుకొనగా..."**


అవును! అబ్రాహాము తన విశ్వాసంలో చివరి ఘట్టానికి చేరుకున్నాడు!

వారు బలిఇచ్చే స్థలానికి చేరుకున్నారు!!

వారు దేవుడు నిర్దేషించినటువంటి మోరీయా పర్వతానికి చేరుకున్నారు !

మరియు పర్వతం ఎక్కుతున్నప్పుడు తన కొడుకు అయినటువంటి ఇస్సాకు అబ్రాహామును ఊహించని ప్రశ్న అడిగినట్లు క్రింది వాక్యంలో కనుగొంటాము.

**ఆదికాండం22:7- "........నిప్పును కట్టెలును ఉన్నవిగానీ దహనబలికి గొర్రెపిల్ల ఏది అని అడుగగా..... ?"**



నిజంగానే అబ్రాహాముకి భరించలేనంత ప్రశ్నగా మారింది.

కానీ తను చాలా విశ్వాసంగా సమాదానం ఇచ్చాడు.దాన్ని మనం ఈ క్రింది వాక్యంలో చదవచ్చు.

**వాక్యం-8-"అబ్రాహాము నా కుమారుడా,దేవుడే దహనబలికి గొర్రెపిల్లను చూచుకొనునని చెప్పెను".**

చివరికి వారు బలి సమర్పించాల్సిన స్థలానికి చేరుకున్నారు.అబ్రాహాము బలిపీఠాన్ని సిద్ధం చేశాడు.

మరియు ఈ విషయం తన కొడుకుకి తెలియజేయల్సిన సమయం వచ్చింది.



**అదేమిటంటే ............బలి తనే అని !!**

అబ్రాహాము చుట్టూ జరుగుతున్న సంగతులను అతను బలి పీఠాన్ని పూర్తి చేసిన విదానాన్ని మరియు తన కుమారున్ని పిలిచి ఇలా చెప్పివుండవచ్చని ఒకరు ఊహించగలరు.

**"నా కుమారుడా,ఇస్సాకు, నువ్వు నన్ను బలి గురించి అడగావు కదా గుర్తుందా?! ఇప్పుడు బలిపీఠం మరియు బలి సిద్ధంగా ఉన్నాయి".**

**"నా కుమారుడా,నీకు తెలుసా? ఈ బలిపీఠం మీద దేవుడు దేన్ని బలిగా కోరుకుంటున్నాడో ....?"**

ఇస్సాకు ఈ విధంగా సమాదానం ఇచ్చాడు.

**ఎందుకు తండ్రి?**

**దేవుడే దహనబలికి గొర్రెపిల్లని చూచుకొనును అని మీరే చెప్పారు కదా!**

**గొర్రె పిల్ల నాకు కనిపించట్లేదు! అది ఎక్కడుంది?**

అప్పుడు తన తండ్రి అయిన అబ్రాహాము చాలా వేదనతో మరియు బాహోద్రేకానికి గురి అయి బాధ కలిగిన స్వరంతో ఇలా సమాదానం చెప్పెను.

"నా కుమారుడా దేవుడిచ్చినటువంటి గొర్రెపిల్ల నువ్వే" !

**ఈ విషయం ఇస్సాకుని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది!**

కానీ ఇస్సాకు,తన తండ్రి ఈ విషయంలో దేవుడి మీద పెట్టుకున్న నిజ విశ్వాసాన్ని మరియు కృప,ప్రేమ కలిగినటువంటి గొప్ప దేవుని కోరిక మేరకు తనకు తానే (తననే)అర్పించుకోవడం తన చిన్న వయస్సులోనే నేర్చుకున్నాడని త్వరితంగా గ్రహించాడు!!



కాళ్లు,చేతులు కట్టివేయబడినవాడై బలిపీఠంమీద ఉన్నాడు.

## .....మరియు అబ్రాహాము తన విచారణలో చివరి ఘట్టాన్ని ఎదుర్కొన్నాడు!



అబ్రాహాము తన సంచిలో నుండి కత్తి తీసి దాన్ని రాతి మీద బాగా పదును చేసి ఒక చేతిని తన కొడుకు అయినటువంటి ఇస్సాకు మెడ మీద వుంచి మరొక చేతిలో కత్తిని పైకి ఎత్తాడు!!

అప్పుడు చివరి క్షణంలో దేవుడు తన “దేవదూతను” పంపి అతనిని ఆపాడు.

దీన్ని మనం క్రింది వాక్యంలో చదవచ్చు.



**ఆదికాండం22:12- " ఆ చిన్న వాని మీద చెయ్యి వేయకుము**

**(నీ కుమారుని మెడమీద ఉన్నటువంటి నీ చేతిని తీసివేయి!)**

**అతనినేమియు చేయకుము**

**(కత్తితో పైకి ఎత్తినటువంటి నీ చేతిని క్రిందికి దించుము)........."**

## ఇట్టి కార్యము అబ్రాహామును విశ్వాసానికి తండ్రిగా చేసింది

ఇది ఎంత గొప్పటి ప్రయాణం మరియు మనకి ఎంత గొప్ప పాఠం.

ఎవరైతే చాలా రోజుల క్రితం బహుమానాన్ని అబ్రాహాముకి వాగ్దానం చేశారో!

**మనమెంత విశ్వాసాన్ని కలిగి ఉన్నామో ఒక్కాసారి ఆలోచించండి!**

మరియు ఈ విషయం చెప్పిన తర్వాత దేవుడు అబ్రాహాముకి వాగ్దానం చేసెను. దాన్ని ఈ క్రింది వాక్యంలో చదవచ్చు.

**ఆదికాండం22:15-18**

**"యెహోవా దూత రెండవమారు .........నేను నిన్ను ఆశీర్వదించి ఆకాశనక్షత్రాలువలె సముద్రమందలి ఇసుక వలెను నీ సంతానమును నిశ్చయముగా విస్తరింపజేసెదను.నీ సంతతి వారు తమ శత్రువుల గవిని స్వాదీన**



పరచుకొందురు. మరియు నీవు నా మాట వినినందున భూలోకములోని జనములన్నియు నీ సంతానము వలన ఆశీర్వదింపబడును నా తోడని ప్రమాణము చేసియున్నానని యెహోవా చెలవిచ్చెను."

దీనినే .......... **"అబ్రాహాము యొక్క వాగ్దానం అంటారు"!**

**దేవుడు అబ్రాహాముకి ఈ విధంగా వాగ్దానం చేసెను. "కుమారులు(సంతానం)" "ఆకాశంలో నక్షత్రాలవలె" మరియు "సముద్రతీరమందలి ఇసుక రేణువుల వలె !! అభివృద్ధి చెందుదురు. అని చెప్పెను.**

## దీని అర్థమేమిటి?

దీని అర్థం రెండు సమూహంగా వున్నటువంటి అబ్రాహాము యొక్క కుమారుల ద్వారా దేవుడు, **"భూమి మీద వున్నటువంటి సకల వంశములన్నియు ఆశీర్వదించబడును"** అని సూచిస్తుంది.

**ఇప్పుడు తరగతులైనటువంటి కుమారులు ఎవరు?**

ఇప్పుడు చూద్దాం.

**మొదటి సమూహమునకు చెందిన అబ్రాహాము కుమారులు "......ఆకాశంలో వున్నటివంటి నక్షత్రాలవలె"**

**ఆ తరగతులు ఎవరు? మరియు అది దేన్ని సూచిస్తుంది?**

పవిత్ర గ్రంథాన్ని గుర్తుకు తెచ్చుకుందాం.

"ఆకాశం" అన్న పదానికి అర్థం ఏమనగా......

......అదృశ్యమైన ఆధ్యాత్మికమైన పరిపాలన లేదా ఆత్మీయకమైన పరిపాలన దీనిని మనం ఇక్కడ చదవచ్చు

**మత్తయి 24:35- "ఆకాశమును భూమియు గతించును..."**

ఇటువంటి అబ్రాహాము "సంతానమే" ............ఆత్మీయకమైనటువంటి పిల్లల్ని సూచిస్తుంది !

వాళ్లు ఎవరు? మనం దీని యొక్క సమాధానాన్ని ఇక్కడ చదవచ్చు.

## గలతీ 3:7

**“కాబట్టి విశ్వస సంబధులే అబ్రాహాము కుమారులని మీరు తెలుసుకొనుడి”**

అవును! దేవుని మీద విశ్వాసం కలిగినటువంటి క్రైస్తవులు “వారియొక్క విశ్వాసం” ద్వారా మరియు అబ్రాహాముకి ఆత్మీయకమైనటువంటి కుమారులు అవుతారు. క్రింది వాక్యంలో చదవచ్చు.

## హెబ్రీయులకు3:6

**“అయితే క్రీస్తు కుమారుడై యుండి,ఆయన ఇంటి మీద నమ్మకముగా వున్నాడు. ధైర్యము,నిరీక్షణ వలని ఉత్సాహమును తుదమట్టుకు స్థిరముగా చేపట్టినయెడల మనమే ఆయన ఇల్లు.”**

అవును! తన సంఘమును లేదా క్రీస్తు యొక్క శరీరంగా వున్నవారు కూడా అబ్రాహాము యొక్క ఆత్మీయ కుమారులవుదురు.

**“ఆకాశంలో నక్షత్రాల వలె”**

రెండవ తరగతికి చెందిన కుమారులను ఇప్పుడు చూద్దాం.

**రెండవ తరగతికి చెందిన అబ్రాహాము సంతతి**

**“......సముద్రంలోని ఇసుక రేణువులు......”**

### రెండవ తరగతికి చెందిన కుమారులు ఎవరు? మరియు వారు ఎలాంటి వారిని సూచిస్తుంది?

వీరు మానవ మరియు మాంస సంబంధమైనటువంటి “కుమారులను” సూచిస్తుంది.(లేదా) అబ్రాహాము యొక్క కుమారులు ఇశ్రాయేలీయులు దేశంలో వున్నటువంటి ప్రజలు ఎవరైతే దేవుని యందు విశ్వాసాన్ని కలిగి యున్నారో వారు కూడా అబ్రాహాము యొక్క మాంస సంబంధమైన వారసులే !


వారందరూ అబ్రాహాము యొక్క సహజమైన సంతతిగా ఏర్పరచబడియున్నారు-

దీన్ని మనం ఇక్కడ చూడవచ్చును.

**హెబ్రీయులకు 3:5**

**“ముందు చెప్పబోవు సంగతులకు సాక్షార్థముగా మోషే పరిచారకుడైయుండి దేవుని ఇల్లంతటిలో నమ్మకముగా వుండెను”**

అవును! ఈ తరగతికి చెందిన పిల్లలు అబ్రాహాము యొక్క సహజమైనటువంటి పిల్లలు ఇందులో మోషే కూడా చెందిన వారు.



అవును!ఇది “సేవకుల గృహము” మరియు హేబేలుతో మొదలయ్యి బాప్తిస్మమిచ్చు యోహానుతో ముగియును!



**ఏదేను తోట నుండి వచ్చిన తర్వాత .........అబ్రాహాము ద్వారా నీ సంతానం వలన జనములన్నియు ఆశీర్వదింపబడునని ప్రమాణము చేసినది మరొకసారి రాయబడింది!**

మరియు ఇది ఒక ప్రమాణపూర్వకమైనటువంటి ఒడంబడిక వాగ్దానముగా వున్నదని స్పష్టంగా క్రింది వాక్యంలోచదువుతాం.

**“..............తనంట తానుగా ప్రమాణం చేశాడని దేవుడు చెప్పెను.”**

అపొస్తలుడైనటువంటి పౌలు ఈ ప్రమాణపూర్వకమైనటువంటి ఒడంబడిక వాగ్దానం యొక్క విలువను క్రింద వివరంగా వివరించారు.

**హెబ్రీయులకు 6:13-18**

**“దేవుడు అబ్రాహామునకు వాగ్దానము చేసినప్పుడు తనకంటే గొప్పవాని**

**తోడు అని ప్రమాణము చేయలేకపోయెను గనుక తనతోడు అని ప్రమాణము చేసి నిశ్చయముగా నేను నిన్ను ఆశీర్వదింతును నిశ్చయముగా నిన్ను విస్తరింపజేతును అని చెప్పెను..........ఈ విదముగా దేవుడు తన సంకల్పము నిశ్చలమైనదని ఆ వాగ్దానమునకు వారసులైన వారికి మరి నిశ్చయముగా కనుపరచవలెనని ఉద్దేశించినవాడై, తాను అబద్దమాడజాలని నిశ్చలమైన రెండు సంగతులను బట్టి,మన యెదుటవుంచబడిన నిరీక్షనను చేపట్టుటకు శరణాగతులమైన మనకు బలమైన ధైర్యము కలుగునట్లు ప్రమాణము చేసి వాగ్దానమును ధృడపరచెను".**

అవును! రెండు విషయాలను మాత్రం దేవుడు చేయలేదు.

**1)......అబద్దాలు చెప్పడం**

**2)........నిబంధనను రద్దు పరచడం**

ఈ "వాగ్దానం" స్థిరమైనది మరియు నమ్మదగినది!!

**కానీ ఇది అబ్రాహాము జీవిత కాలంలో ఎచ్చటనూ పూర్తిగా నెరవేర్చబడలేదు!!!**

**ఎప్పుడు పూర్తిగా నెరవేర్చబడింది....?**

ఈ "వాగ్దానం" అబ్రాహాము జీవిత కాలంలో నెరవేర్చబడలేదు గానీ ఇది అబ్రాహాము యొక్క తరువాతి రెండు తరాల వారికి కూడా స్థిరంగా మళ్లీ వర్థిస్తుంది.

అవును!ఇది అబ్రాహాము యొక్క కొడుకు ఇస్సాకు మరియు మనువడు యాకోబుకి వర్థిస్తుంది.

దీన్ని మనం ఈ క్రింది వాక్యంలో చదవచ్చు -

**ఆదికాండం26:4,28:14**

**"ఏలయనగా నీకును నీసంతానమునకును ఈ దేశములన్నియు ఇచ్చి,నీ**

తండ్రియైన అబ్రాహాముతో నేను చేసిన ప్రమాణము నెరవేర్చి,ఆకాశనక్షత్రములవలె నీ సంతానమును విస్తరింపజేసి ఈ దేశములన్నియు నీ సంతానమునకు ఇచ్చెదను.నీ సంతానము వలన సమస్త భూలోకములోని సమస్త జనులు ఆశీర్వదింపబడుదురు."

"నీ సంతానము భూమి మీద లెక్కకు ఇసుక రేణువులవలెనగును. నీవు పడమటి తట్టును తూర్పు తట్టును ఉత్తరపు తట్టును దక్షినపు తట్టును వ్యాపించెదవు,భుమి యొక్క వంశములన్నియు నీ మూలముగానూ నీ సంతానము మూలముగానూ ఆశీర్వదింపబడును."

నిజంగా! "అబ్రాహాము యొక్క వాగ్దానం" నిర్ధారణ..... తను చనిపోయినప్పటికీ వుంటుంది.

చాలా సంవత్సరాల క్రితం కీర్తన కర్త అయినటువంటి దావీదు తిరిగి "వాగ్దానాన్ని" గుర్తుకు చేశారు.ఆ వాగ్దానాన్ని మనం ఈ క్రింది వాక్యంలో చదవచ్చు -



**కీర్తనలు105:8-11**

"తాను సెలవిచ్చిన మాటను వెయ్యి తరముల వరకు అబ్రాహాముతో తాను చేసిన నిబంధనను ఇస్సాకుతో తాను చేసిన ప్రమాణము నిత్యము ఆయన జ్ఞాపకము చేసికొనును.వారి సంఖ్య కొద్దిగా నుండగను ఆ కొద్దిమంది ఆ దేశమందు పరదేశులై యుండగను కొలవబడిన స్వాస్థ్యముగా కనాను దేశమును మీకిచ్చెదనని ఆయన సెలవిచ్చెను."

ఇటువంటి "అబ్రహాముకి ఇయ్యబడిన వాగ్దానం" అతని తర్వాత రెండు తరాల వారిని దాటుకుంటూ నిర్ధారించబడింది!!

యాకోబు తరువాత  వాగ్దానపు వారసత్వం  యూదాకి వచ్చిందని, ఈ క్రింది వాక్యంలో మనం చదువుతాం.



**ఆదికాండం49:9-10**

**"యూదా కొదమ సింహము నా కుమారుడా,నీవు పట్టిన దాన్ని తిని వచ్చితివి సింహము వలెను గర్జించు ఆడు సింహము వలెను అతడు కాళ్లు ముడుచుకొని పండుకొనెను.అతని లేపువాడెవడు?**
**షిలోహు వచ్చువరకు యూదా యొద్దనుండి దండము తొలగదు.అతని కాళ్ల మధ్య రాజదండము తొలగదు ప్రజలు అతనికి విధేయులై యుందురు."**

అవును! పన్నెండు మంది అయిన ఇశ్రాయేలీయులలో (యాకోబు)అశీర్వదింపబడినవాళ్ళలో యూదా ఒకడు!

ఇప్పుడు యూదా నుండి వచ్చినటువంటి వరుసలో ఈ యొక్క" స్రీ సంతానం ఎవరు"?



## గలతీ 3:16

“అబ్రాహామునకు అతని సంతానమునకును వాగ్దానములు చేయబడెను.ఆయన అనేకులను గూర్చి అన్నట్టు నీ సంతానములకునూ అని చెప్పక ఒకని గూర్చి అన్నట్టే నీ సంతానమునకును అనెను.ఆ సంతానము క్రీస్తు.”

అవును!అబ్రాహాము యొక్క “సంతానమే” “ఆకాశంలోని నక్షత్రాలు”

**అనగా.....అదే క్రీస్తు అని క్రింది వాక్యంలో చదువుకుంటాం!**

**కానీ క్రీస్తులో ఒక రహస్యం వుంది**

## ఎఫెస్సీయులకు 1:22,23

“......మరియు సమస్తమును ఆయన పాదముల క్రింద వుంచి,సమస్తముపైని ఆయన సంఘమునకు శిరస్సుగా నియమించెను.ఆ సంఘము ఆయన శరీరము పూర్తిగా నింపుచున్నవాని సంపూర్ణమైయున్నది.”

అవును!మనం “స్త్రీ సంతానాన్ని”చూద్దాం!!

**క్రీస్తును శిరస్సుగా ..........శరీరాన్ని కూడా కలిగి వుంది.!!**

అవును! ఆ తల యేసు క్రీస్తు........సంఘము శరీరము.

**మరియు ఇవి రెండు “అబ్రాహాము యొక్క వాగ్దానాన్నికి” ఉమ్మడి వారసులు**

ఇక్కడ మనం దీన్ని స్పష్టంగా చదవచ్చు.

**గలతీయులకు3:7,29**

**"......కాబట్టి విశ్వాస సంబధులే అబ్రాహాము కుమారులని మీరు తెలుసుకొనుడి"**

**"...... క్రీస్తు సంబందులైతే ఆ పక్షమందు అబ్రాహాము యొక్క సంతానమై యుండి వాగ్దాన ప్రకారము వారసులైయున్నారు."**

**ఇప్పుడు స్పష్టంగా లేదా?!**

ఇప్పుడు స్త్రీ సంతానం యొక్క "శరీరాన్ని" గురించి మరికొంత తెలుసుకుందాం.

**ప్రకటన14:1**

**"మరియు నేను చూడగా,ఇదిగో ఆ గొర్రెపిల్ల సీయోనూ పర్వతము మీద నిలువబడి యుండెను.ఆయన నామమును ఆయన తండ్రినామమును నొసళ్లయందు లిఖింపబడియున్న నూట నలువది నాలుగు వేలమంది ఆయనతో కూడా వుండిరి".**

**మీరు చూశారా?**
**గొర్రెపిల్లతో ఎవరైతే వున్నరో వాళ్ళే తన శరీరం.!**

శరీరం ఎవరంటే **"గొర్రెపిల్లతో వున్నవారే"** అని ఆ సంఖ్య ఇక్కడ చెప్పబడింది.

**(1,44,000)**

దీనిని తిరిగి మనం ఇక్కడ చదవచ్చు.

**ప్రకటన17:14**

**"గొర్రెపిల్లతో యుద్ధము చేతురు గానీ,గొర్రెపిల్ల ప్రభువులకు- ప్రభువును,రాజులకు- రాజునై యున్నందునను,తనతో కూడా ఉండినవారు పిలువబడినవారై, యేర్పరచబడినవారై,నమ్మకమైనవారై యున్నందున ఆయన ఆ రాజులను జయించును."**

అవును! "అతనితో" "శరీరం" మరల ఇచ్చట కూడా క్రింది విధంగా సూచించబడింది.


......పిలువబడి,యేర్పరచబడి,నమ్మకమైనవారిని సూచిస్తుంది.

**దీని అర్థమేమిటి?**

సంఘం – క్రీస్తు యొక్క “శరీరం” పెరుగుదలను మరియు అభివృద్ధి చెందుతున్న విదానం అని అర్థం.

**– యేసు ప్రభువులో ఈ యొక్క మహిమ కీర్తిని పొందడానికి ముందే !**

(ఈ విషయాన్ని చాలా స్పష్టంగా 17.18,19 తరగతులలో చూశాము.)



**కావున క్రీస్తు శిరస్సుగా మరియు 144000 జనులు క్రీస్తు శరీరంగా వున్నవారే "స్త్రీ సంతానం" అగుదురు.**

## ఇప్పుడు ఆ ఎంపిక ఎలా చేస్తారు?

దీనిని మనం ఇక్కడ చూడవచ్చును.

**యాకోబు 1:18**

**"ఆయన తాను సృష్టించిన వాటిలో మనము ప్రథమఫలముగా ఉండునట్లు సత్యవాక్యమువలన మనలను తన సంకల్ప ప్రకారము కనెను."**

అవును! భూలోకపు రక్షణయొక్క మొదటి ఫలముగా అగుటకు సత్యవాక్యము ద్వారా జన్మించుటను ఇది సూచిస్తున్నది !

మరియు భూమిలోని వివిధ ప్రజలందరిలో నుండి ఈ ఎన్నికను చేసి దేవుడు ఏర్పరచుకుంటాడు. అని చాలా స్పష్టంగా క్రింది వాక్యమందు మనం చదువగలం.

**ప్రకటన5:9**

**"ఆ పెద్దలు నీవు ఆ గ్రంథమును తీసుకొని దాని ముద్రలను విప్పుటకు యోగ్యుడవు,నీవు వధింపబడినవాడవై నీ రక్తమిచ్చి ప్రతి వంశములోనూ ఆ యా భాషలు మాటలాడువారిలోనూ, ప్రతి ప్రజలలోనూ ప్రతి జనములోనూ దేవుని కొరకు మనుష్యులను కొని,"**



## అవును! 1,44,000 వాళ్ళే మొదటి ఫలాలుగా వుంటారు!

**కానీ ఈ రోజుల్లో క్రైస్తవలందరిలో కొందరికే దీని గురించి తెలిసి వుంటుంది.!!**

ఇలా ఎందుకు?దాన్ని మనం ఈ క్రింది వాక్యంలో చదువ వచ్చు

**రోమీయులకు 16:25**

"సమస్తమైన అన్యజనులు విశ్వాసమునకు విధేయులగునట్లు,అనాది నుండి రహస్యముగా ఉంచబడి యిప్పుడు ప్రత్యక్షపరచబడిన మర్మము నిత్య దేవుని ఆజ్ఞ ప్రకారము ప్రవక్తల లేఖనముల ద్వారా వారికి తెలుపబడియున్నది. ఈ మర్మము అనుసరించియున్న నా సువార్త ప్రకారముగానూ"

**అవును!ఇది ఒక రహస్యం స్త్రీ సంతానం)!**

ఈ "స్త్రీ సంతానంలో" భాగం అవడానికి "క్రీస్తే" ఒక రహస్యం మరియు "దారి." దాన్ని మనం ఈ క్రింది వాక్యంలో చూడవచ్చును.

**మత్తయి 7:14**

"..... పోవు ద్వారము ఇరుకును ఆ దారి సంకుచితమునై యున్నది.దాని కనుగొనువారు కొందరే."

**అవును! ఇది నిజంగా ఇరుకు దారి!!**

## అవును! ఎలా దీన్నికొద్దిమంది మాత్రమే అర్థం చేసుకొని కనుగొనగలరు.ఒక నిజమైన "ఇరుకుదారిని".

కానీ చివరికి ఈ "సర్పం యొక్క తల భాగాన్ని" చితుక త్రొక్కేది ఈ "స్త్రీ సంతానమే". (ఆదికాండం3:15) దీన్ని మనం ఇక్కడ చూడవచ్చును.

**రోమీయులకు 16:20**

"సమాధానకర్తయగు దేవుడు సాతానును మీ కాళ్ల క్రింద శీఘ్రముగా చితుకతొక్కించును......"

అవును! సాతానును మరియు వారి దుష్టశక్తులను నశింపజేసే సాధనం సంఘమే (స్త్రీ సంతానమే)

## ఏదేను తోటలో కొన్ని వేల సంవత్సరాల క్రితం చెప్పబడిన ప్రవచనం పూర్తిగా నెరవేర్చబడింది !!!

ఇప్పుడు సర్ప సంతానం ఎవరు అని అర్థం చేసుకుందాం.

"స్త్రీ సంతానం" మరియు "సర్ప సంతానం" మధ్య వున్నటువంటి శత్రుత్వం ఎలా కొనసాగిందో ఇప్పుడు చూద్దాం. దీన్ని మనం ఈ క్రింది వాక్యంలో చదువ వచ్చు.

**ఆదికాండం 3:15**

**"మరియు నీకును స్త్రీకిని నీ సంతానమునకును ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను. అది నిన్ను తల మీద కొట్టును. నీవు దానిని మడిమె మీద కొట్టుదువని చెప్పెను."**

స్త్రీ సంతానం గురించి చాలా స్పష్టంగా ఇంతకు ముందే గుర్తించినాం.

క్రీస్తే "స్త్రీ సంతానమని", శిరస్సు మరియు శరీరం అని అర్థం.

**"సర్ప సంతానం" ఎవరు? క్రీస్తుతో విరోధం ఎవరికి వుంది?**

ఏమి రాయబడింది అని ఇప్పుడు చూద్దాం -

**యోహాను 8:38**

**"…. నా తండ్రి యొద్ద చూచిన సంగతులే బోధించుచున్నాను. ఆ ప్రకారమే మీరు మీ తండ్రి యొద్ద వినిన వాటినే జరిగించుచున్నారని వారితో చెప్పెను"**

యేసు క్రీస్తు యూదులతో మాట్లాడుతూ, వారు దేవుడిని కాక మరొక తండ్రిని కలిగియున్నారని చెప్పెను!!



కానీ యూదుల సమాదానం –

**యోహాను8:41**

**“మీరు మీ తండ్రి క్రియలే చేయుచున్నారని వారితో చెప్పెను.అందుకు వారు మేము వ్యభిచారము వలన పుట్టినవారము కాము,దేవుడొక్కడే మాకు తండ్రి...”**



హా! దేవున్ని తమ తండ్రిగా ప్రస్తావించారు!

కానీ యేసుక్రీస్తు సమాదానంగా గల కారణాలను ఇలా చెప్పారు.

**యోహాను8:42-43**

**“....దేవుడు మీ తండ్రియైన యెడల మీరు నన్ను ప్రేమింతురు.......”**

అవును! యేసు క్రీస్తు వారితో ఇలా చెప్పెను. దేవుడు వారి తండ్రి కాదని చెప్పెను.ఆది నుండి వారు తన తండ్రిని ప్రేమించట్లేదు మరియు తండ్రిగా అంగీకరించలేదు.

**తరువాత యేసు ప్రభువు వారి తండ్రిని స్పష్టంగా గుర్తించారు.**

మనం ఈ క్రింది వాక్యంలో చదవొచ్చు.

**యోహాను8:44 – “.... మీ తండ్రియగు అపవాది సంబదులు.....”**

అవును! వాళ్ళ తండ్రి అబద్దానికి జనకుడు.యూదులు సాతాను యొక్క పిల్లలుగా మారెను!

**శిరస్సుగా వున్నటువంటి యేసుక్రీస్తుకి తమంతట తామే "సర్పసంతానంగా" మారారు!**



వారు యేసు క్రీస్తుని వ్యతిరేకించి విరోధాన్ని పెంచుకొని చివరికి యేసు ప్రభువుని సిలువమీద మరణానికి గురి చేశారు.

**వారు యేసు ప్రభువుని సిలువ మరణానికి అప్పగించమని**

ఎటువంటి మాటలు ఉపయోగించి పట్టుపట్టి అడిగారో క్రింది వాక్యంలో చదువుదాం-



**మత్తయి27:23-25**

**"వారు సిలువ వేయమని మరి యెక్కువగా కేకలు వేసిరి...... వాని రక్తము మా మీదను మా పిల్లల మీదను ఉండుగాకనిరి."**

అక్కడ యూదులును మరియు వారితో వున్న యేసుప్రభువుకి విరోదులును

**....."సర్పసంతానంగా"**

వ్రాయబడి వున్నదని స్పష్టంగా పరిశుద్ధగ్రంథంలో ఈ వాక్యం ద్వారా చదువ వచ్చు.

## తర్వాత .........క్రీస్తు యొక్క శరీరం ఏమైంది.

**మత్తయి 13:24-26**

**"ఆయన మరియొక ఉపమానము వారితో చెప్పెను.ఏమనగా పరలోక రాజ్యం తన పొలములో మంచి విత్తనము విత్తిన యొక మనుష్యుని పోలి యున్నది.మనుష్యులు నిద్రించుచుండగా,అతని శత్రువు వచ్చి గోదుమల మధ్యను గురుగులు విత్తిపోయెను."**

**ఈ ఉపమానానికి అర్థమేమనగా ........**

దేవుడు తనకు తానే ఇచ్చిన వివరణను ఈ క్రింది వాక్యంలో చదవచ్చు.

**మత్తయి 13:38-39**

**".......మంచి విత్తనాలు రాజ్య సంబధులు.గురుగులు దుష్టుని సంబదులు వాటిని విత్తిన శత్రువు అపవాది."**

అవును! ("పొలము") సంఘంలోని రెండు సమూహములకు సంబంధించిన క్రైస్తవుల గురించి ఇది చెప్తుంది.

**మొదటి తరగతి**.............దేవుడి పిల్లలు ! మరియు

**మరియొక తరగతి**........సాతాను పిల్లలు !

## ఇది సత్యం – యేసు క్రీస్తు తనంతట తానే ఈ విషయం గురించి మనకి చెప్పెను.

**అని మీరు అడుగుతారా?**

మంచిది,యూదులు తండ్రిని దేవుడుగా బావిస్తున్నారు. నిజానికి క్రీస్తు వారికి, వారి తండ్రి దేవుడు కాదు అని చెప్పినా.....వారు ఆ మాటలను వినకుండా వ్యతిరేకిస్తారు.

ఇటువంటి క్రైస్తవులు కూడా మేమే నిజమైన క్రైస్తవులని పరిగనిస్తారు.

......కాని వాస్తవానికి నిజమైన క్రైస్తవులకి విరోధంగా వుంటారు.

మరియు వారికి నిర్ధేషించినటువంటి సత్యమునకు
విరోధంగా వుంటారు.

**నామమాత్రపు క్రైస్తవులకి ............నిజమైన క్రైస్తవులకి మధ్య పగ,విరోధం శత్రుత్వం కలిగి వున్నారు.**

**మీరు ఆశ్చర్యపోయారా?**




మంచిది దేన్ని భవిష్యత్తులో శత్రుత్వం మరియు ముగింపు గురించి చదువు కుందాం.
అది ఈ శత్రుత్వం మరియు ముగింపు ఈ విధంగా వ్రాయాడింది.


**"....... నిన్ను తల మీద కొట్టును మరియు నీవు దానిని మడిమె మీద...." !!!!!**

అవును! భవిష్యత్తులో చాలా తొొదరగానే పరిశుద్ధగ్రంథంలోని ప్రవచనాలు పూర్తి చేయబడుతుంది. మరియు మీరు ప్రియమైన సహోదరి సహోదరులారా మీరు దీని చదివి మరియు దేవునిలో ఒక భాగంగా వుండండి.

**-------- ఆమెన్! ------**



For Private Circulation Only




NOT FOR SALE

For more Subjects contact: MESSENGERS OF CHRIST E-mail: thekingdom1_6@yahoo.com